

శాంతి భద్రతల పరిరక్షణకే కేంద్ర బలగాలతో కవాతు

4లో


# ప్రజాపక్షం

## జిల్లా అనుబంధం

నల్లగొండ సూర్యాపేట యాదాద్రి

బుధవారం | 03 ఏప్రిల్, 2024 | పేజీలు : 6


## ఎన్నికల విధులు బాధ్యతగా నిర్వహించాలి



### ప్రిసైడింగ్, అసిస్టెంట్ ప్రిసైడింగ్ అధికారులకు ఎన్నికల అవగాహన

**ప్రజాపక్షం/చండూరు:** ఎన్నికల విధులులను అధికారులు బాధ్యతగా , పారదర్శకంగా నిర్వహించాలని చండూరు ఆర్‌డిఓ సుబ్రమణ్యం అన్నారు. మంగళవారం చండూరు మండల కేంద్రం అంగడిపేట డాన్‌బోస్కో జూనియర్ కళాశాలలో మే 13న జరిగే పార్లమెంట్ ఎన్నికల నిర్వహనలో భాగంగా మునుగోడు నియోజకవర్గం ప్రిసైడింగ్, అసిస్టెంట్ ప్రిసైడింగ్ అధికారులకు ఏర్పాటు చేసిన శిక్షణ కార్యక్రమాన్ని ఆర్‌డిఓ సందర్శించి మాట్లాడుతూ ఎన్నికల విధుల్లో ఎన్నికల సంఘం సూచించిన మార్గ నిర్ధేశనం మేరకు శిక్షణ అందజేయడం జరుగుతున్నందున శిక్షణను పూర్తిగా అవగాహన చేసుకొని ఎన్నికల విధులు సమర్ధవంతంగా నిర్వహించాలన్నారు. పోలింగ్ విధులు, ఇవిఎం యంత్రాలపై పూర్తి అవగాహన కలిగిఉండాలన్నారు. ఎన్నికల నిర్వహణలో పిఓ ఎపిఓ అధికారుల పాత్ర కీలకం అని పోలింగ్ రోజు నిర్వహించే విధుల పట్ల ,ఇవిఎం యంత్రాల పని తీరుపై పూర్తి అవగాహన కలిగి ఉండాలని సూచించారు. మాస్టర్ ట్రైనర్స్ శిక్షణపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో చండూరు తహసీల్దార్ దశరథ, మండల విద్యాధికారి గురువారావు, మాస్టర్ ట్రైనర్ వెంకటేశం, ఎన్నికల విభాగం అధికారులు ఎలక్షన్ డిటి దీపక్ ,సత్యనారాయణ, ఏడు మండలాల తహసీల్దార్లు పాల్గొన్నారు.

## నేరాలకు పాల్పడే వారిపై

# కఠిన చర్యలు తీసుకుంటాం



**ప్రజాపక్షం / భువనగిరి రూరల్:** నేరాలకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని రాచకొండ కమిషనర్ తరుణ్ జోషి అన్నారు. మంగళవారం యాదాద్రి జోన్ డీసీపీ, అదనపు డీసీపీలు, ఏసీపీలు, ఎస్‌హెచ్‌వోలతో, ఇతర అధికారులతో భువనగిరిలో క్రైమ్ రివ్యూ మీటింగ్ నిర్వహించారు. ఈ సమావేశంలో యాదాద్రి జోన్‌లోని వివిధ స్టేషన్లలో నమోదైన పోక్సో కేసులు, ఎస్సీ, ఎస్టీ, అట్రాసిటీ కేసులు, పెండింగ్ గ్రేవ్ కేసుల విచారణ, ఇతర కేసుల విచారణ పురోగతి మీద సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా సీపీ మాట్లాడుతూ యాదాద్రి జోన్ పరిధిలో జరిగే నేరాలను అదుపులో ఉంచాలని, నేర నియంత్రణకు అవసరమైన అన్ని చర్యలు తీసుకోవాలన్నారు. ఫిర్యాదు చేయడానికి వచ్చే బాధితులతో స్నేహపూర్వకంగా వ్యవహరించాలన్నారు. వారి బాధలను ఓపికగా విని తగిన న్యాయం చేయాలని సూచించారు. రానున్న లోక్ సభ ఎన్నికలను పకడ్బందీగా నిర్వహించడానికి ప్రతి ఒక్కరూ తమ వంతు కృషి చేయాలని, ఎన్నికల నిబంధనలకు సంబంధించి చట్టాలు, సెక్షన్ల మీద అధికారులు, సిబ్బంది సంపూర్ణ పరిజ్ఞానం కలిగి ఉండాలని సూచించారు. క్షేత్రస్థాయిలో విధులు నిర్వర్తించే కింది స్థాయి సిబ్బందికి కూడా ఎన్నికల నిబంధనల మీద పరిజ్ఞానాన్ని, అవగాహనను కల్పించడానికి సిబ్బందికి పలు శిక్షణ కార్యక్రమాలు నిర్వహించామని పేర్కొన్నారు. ఎన్నికల విధులకు సంబంధించిన నిర్దిష్టమైన సూచనలను తమ కింది స్థాయి సిబ్బందికి అందించాలని అధికారులకు సూచించారు.యాదాద్రి జోన్ పరిధిలో ఎనిమిది స్టాటిక్ సర్వేలెన్స్ టీమ్స్ ఏర్పాటు చేశామని, అక్రమంగా తరలిస్తున్న డబ్బు, మద్యం, ఓటర్లను ప్రలోభాలకు

తరువాయి 2లో

## తనిఖీల్లో పట్టుబడిన నగదు

### కొండమల్లేపల్లి మండలంలో లక్షన్నర రూపాయలు



**ప్రజాపక్షం/కొండమల్లేపల్లి:** పార్లమెంట్ ఎన్నికల కోడ్ అమలులో భాగంగా మంగళవారం మండల కేంద్రంలో చౌరస్తాలో సిఐ ధనుంజయ జరిపిన తనిఖీలలో మీసా శ్రీశైలం అనే వ్యక్తి ఎలాంటి ఆధారాలు లేకుండా తీసుకువెలుతున్న లక్షన్నరను పట్టుకొని సీజ్ చేసినట్లు ఎస్ఐ రామ్మూర్తి తెలిపారు.

### నగదు పట్టుకున్న వలిగొండ పోలీసులు




**వలిగొండ :** పార్లమెంట్ ఎన్నికల దృష్ట్యా వాహనాల తనిఖీల్లో భాగంగా వలిగొండ మండలం కమ్మ గూడెం సమీపంలోని ఆర్బిఆర్ ఫంక్షన్ హాల్ వద్ద వలిగొండ ఎస్సై డి.మహేందర్ ఆధ్వర్యంలో పోలీసులు వాహన తనిఖీలు నిర్వహించారు. తనిఖీల్లో

తరువాయి 2లో

## ఎన్నికల నిర్వహణకు ప్రణాళిక బద్ధంగా పని చేయాలి

### జిల్లా ఎస్‌పి రాహుల్ హెగ్డే




**ప్రజాపక్షం/సూర్యాపేట:** పార్లమెంట్ ఎన్నికల నిర్వహణకు పోలీస్ అధికారులు ప్రణాళిక బద్ధంగా పని చేయాలని జిల్లా ఎస్‌పి రాహుల్ హెగ్డే అన్నారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని పోలీస్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఎన్నికల నియమావళిని పటిష్టంగా అమలు చేయాలన్నారు. వాహనాల తనిఖీలు పక్కాగా ఉండాలని, జిల్లా అంతటా ఆకస్మిక రైడ్స్, తనిఖీలు చేయాలని అన్నారు. చెస్ పోస్టుల సిబ్బందిని ఎప్పటికప్పుడు అప్రమత్తంగా చేయాలన్నారు. జిల్లా వ్యాప్తంగా ఇప్పటి వరకు స్వాధీనం చేసుకున్న వాటి విలువ 3కోట్ల 43 లక్షలు ఉన్నట్లు తెలిపారు. జిల్లాలో ఓటర్లను ప్రలోభాలకు గురి చేసే విధంగా ఏలాంటి నగదు, బహుమతులు, ఎలక్ట్రానిక్ పరికరాలు, వస్త్రాలు, ఆభరణాలు ఇలా ఏదైనా అడ్డుకోవాలని అన్నారు. పటిష్టంగా వాహనాల తనిఖీ చేయాలని, రాష్ట్ర, అంతర్ జిల్లా చెక్ పోస్ట్ నిర్వహణతో పాటు జిల్లా వ్యాప్తంగా తనిఖీలు, రైడ్‌లు నిర్వహించాలని సూచించారు. పోలీస్ సిబ్బంది ఎన్నికల విధులపై సంపూర్ణ అవగాహన కలిగి ఉండాలన్నారు. ఈ సమావేశంలో అడ్మిన్ అదనపు ఎస్‌పి నాగేశ్వర్ రావు, అర్మ్డ్ అదనపు ఎస్‌పి జనార్ధన్ రెడ్డి, ట్రైని ఐపిఎస్ రాజేష్ మీనా, డిఎస్‌పిలు రవి, శ్రీధర్ రెడ్డి, మట్టయ్య, శ్రీనివాసరావు, స్పెషల్ బ్రాంచ్ ఇన్ స్పెక్టర్ మీరారాఘవు, ఎలక్షన్ సెల్ ఇన్‌స్పెక్టర్ పాండరి తదితరులు పాల్గొన్నారు.

## బాధ్యతయుతంగా విధులు నిర్వహించాలి: కలెక్టర్



**ప్రజాపక్షం / సూర్యాపేట కలెక్టరేట్:** జిల్లాలోని ఎప్‌ఎస్‌టి, ఎస్‌ఎస్‌టి కేంద్రాలను పరిశీలించానికి, వాస్తవ పరిస్థితిని జిల్లా ఎన్నికల అధికారికి నివేదిక అందించేందుకు ముగ్గురు జిల్లా స్థాయి అధికారులు నియమించినట్లు జిల్లా కలెక్టర్ ఎస్ వెంకట్రావు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఎప్‌ఎస్‌టి, ఎస్‌ఎస్‌టి కేంద్రాల్లో లోపాలను గుర్తిస్తే అక్కడే ఆ కేంద్రంలోని బృందం ప్రతినిధికి నివృత్తి చేయనున్నట్లు తెలిపారు. కేంద్రాలను ఆకస్మికంగా అదనపు కలెక్టర్, ఆర్‌డిఓ, డిఎస్‌పిలకు అందజేయాలని సూచించారు. సరైన తనిఖీ చేపట్టకపోయిన ఎన్నికల చట్టం ప్రకారం చర్యలు తీసుకోనున్నట్లు తెలిపారు.

# ప్రజారోగ్య వ్యవస్థ బలోపేతానికి ప్రణాళిక

## నకిలీ వైద్య వ్యవస్థపై టిఎస్ఎంసి ఉక్కుపాదం

### రాష్ట్ర వ్యాప్తంగా ఎన్ఎంసి చట్ట ప్రకారం 19 మంది నకిలీ వైద్యులపై కేసులు




**ప్రజాపక్షం/యాదాద్రి భువనగిరి ప్రతినిధి:** రాష్ట్రంలో ప్రజారోగ్యం బలోపేతానికి తెలంగాణ రాష్ట్ర మెడికల్ కౌన్సిల్ ముందడుగు వేసింది.ఎన్ఎంసి చట్టం ప్రకారం తెలంగాణ వ్యాప్తంగా విస్తృత ఆకస్మిక దాడులు నిర్వహించి 19 మంది నకిలీ వైద్యులపై కేసులను పురమాయించింది.ఎన్ఎంసి చట్టం ప్రకారం మొదటిసారి 5 లక్షల ఫైన్ , ఒక సంవత్సరం జైలు శిక్ష పడుతుందని టిఎస్ఎంసి కౌన్సిల్ చెబుతుంది. ప్రథమ చికిత్స కేంద్రాల ముసుగులో ఇబ్బడి ముబ్బడిగా అంటి బయోటిక్స్, స్టెరాయిడ్ , షెడ్యూల్ హెచ్ డ్రగ్స్ , నార్కోటిక్ డ్రగ్స్ రాసే ఎవ్వరిని ఉపేక్షించేది లేదని టిఎస్ఎంసి కఠినంగా వ్యవహరిస్తున్నట్లు అవగత మవుతుంది.డిస్ట్రిక్ట్ అంటి క్వాకరీ వ్యవస్థల ఏర్పాటుతో మరిన్ని దాడులకు స్పష్టమైన ప్రణాళిక రూపకల్పన చేసి సేవ ముసుగులో ప్రజలను దోచుకుంటున్న నకిలీ వైద్య వ్యవస్థ పై ఉక్కుపాదం మోపనుంది. గ్రామాల్లో అత్యవసర వైద్యం అందిస్తున్నామని 75 నుండి 80 శాతం ఆర్ఎంపి, పిఎంపి వైద్యులు గ్రామాలల్లో పిహెచ్సి లలో పని చేసే డాక్టర్ల పై రోగులకు లేనిపోనివి కల్పించి ప్రభుత్వ ప్రజారోగ్య వ్యవస్థను నిర్వీర్యం చేస్తున్న ఆరోపణలు ఉన్నాయి..గతం లో ఇటువంటి కేసులు నమోదు చేయక పోవడం ,అధికారుల అండ దండల తోనే ఎటువంటి విద్యార్హత , అనుమతి లేకుండా పుట్టుకొచ్చిన ఆర్ఎంపి, పిఎంపి ప్రభుత్వం నుండి ఎటువంటి అనుమతి లేకుండా రోగ నిర్ధారణ కేంద్రాలు, మెడికల్ షాపులను నిర్వహించి టెస్టులు చేయకుండానే రిపోర్టులు ఇచ్చినట్లు ఆరోపణలు ఉన్నాయి. ఎన్ఎంసి చట్టం ప్రకారం ఆర్ఎంపి, పిఎంపి లు వైద్యం, వైద్య పరీక్షలు నిర్వహించరాదని తెలిసినా చేయడం తో కేరళ , తమిళనాడు , కర్ణాటక రాష్ట్రాల్లో నకిలీ వ్యవస్థను రాష్ట్ర వైద్య మండలి నిర్వీర్యం చేసింది. తెలంగాణ లో కూడా నకిలీ ఆర్ఎంపి,పిఎంపి వైద్య వ్యవస్థ ప్రక్షాళన చేయ దానికి విశ్రమించదని మెడికల్ కౌన్సిల్ వర్గాలు నాయకులు ఒకరు వెల్లడించారు.

## మా స్థలాన్ని మాకు ఇప్పించండి..



**ప్రజాపక్షం / నందికొండ:** మా నాన్నను బెదిరించి ఇంటి స్థలాన్ని కబ్జా చేసిన హెచ్ఓడి గోవర్ధన్‌రెడ్డిపై చర్యలు తీసుకొని తన ఇంటి స్థలాన్ని తనకు ఇప్పించాలని నాగార్జున సాగర్ హిల్ కాలనీకి చెందిన బాధితుడు బండి నాగరాజు డిమాండ్ చేశారు. శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి వద్ద హెచ్ఓడిగా పనిచేస్తున్న గోవర్ధన్‌రెడ్డి గత 2022 సంవత్సరంలో మా నాన్న పేరు మీద ఉన్న ఈ329 గల గృహాన్ని తన పేరు మీద 59 జీవో ప్రకారం అక్రమంగా అలాట్ చేయించుకున్నారని ఆరోపించారు. సాగర్ హిల్ కాలనీ సెయింట్ జోసఫ్ స్కూల్ వద్ద గల ఈ329 గల గృహంలో గత 40 సంవత్సరాలుగా నివాసముంటున్నామని గతంలో ఈ గృహంతో పాటు ఖాళీ స్థలాన్ని కూడా మరో వ్యక్తివద్ద కొనుగోలు చేశామని తెలిపారు. గతంలో 2008లో అప్పటి ప్రభుత్వం ఇందిరమ్మ ఇల్లు కేటాయించిందని వాటికి సంబంధించి అన్ని ఆధారాలు ఉన్నాయని తెలిపారు. అయితే అక్రమంగా భూమిని అలాట్ చేసుకోవడమే కాకుండా తమ తండ్రి బండి చెన్నకేశవులును బెదిరింపులకు గురి చేస్తే మనస్థాపానికి గురై గుండెపోటుతో మృతి చెందాడని ఆవేదన వ్యక్తం చేశారు. అదే సమయంలో మా స్థలంలో చుట్టూ ప్రహరీ గోడ కట్టుకోవడం జరిగిందని తెలిపారు. ఇట్టి విషయాన్ని జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లగా సంబంధిత తహశీల్దార్ విచారణ జరిపించాలని ఆదేశాలు ఇవ్వడంతో విచారణ చేపట్టిన తహశీల్దార్ అట్టి స్థలం తమదేనని నిర్ధారించడం జరిగిందని తెలిపారు. అయినా నాటి బిఆర్ఎస్ ప్రభుత్వంతో పాటు శాసన మండలి చైర్మన్ సుఖేందర్‌రెడ్డి అండ దండలతో అధికారులను సైతం బెదిరించి తమ స్థలాన్ని అన్యాయంగా తీసుకున్నారని వెంటనే అధికారులు స్పందించి తన ఇంటి స్థలం తనకు ఇప్పించాలని కోరారు.

## ముమ్మరంగా ఎక్సైజ్ దాడులు

### ముగ్గురిపై కేసు నమోదు... 800లీటర్ల ఎఫ్‌జే వాష్, 18 లీటర్ల ఇడ్లీ, 10 కిలోల నల్లబెల్లం స్వాధీనం



**ప్రజాపక్షం/డిండి:** డిపిఈవో నల్గొండ ఆధ్వర్యంలో ఎస్‌హెచ్‌వో దేవరకొండ టీంతో పాటు ఏసి ఎన్ ఫోర్స్‌మెంట్ నల్గొండ టీం, డిటిఎఫ్ నల్గొండ బృందంతో మంగళవారం గుండ్లపల్లి(డిండి) మండల పరిధిలోని జాల్‌తండా, గోనబోయినపల్లి, టి. గౌరారం, జేత్య తండా, దేవరకొండ మండలంలోని పడమటిపల్లి, పొత్లావత్‌తండా, మేగ్యతండాల్లో సంయుక్తంగా దాడులు నిర్వహించారు. డిండి, దేవరకొండ మండల పరిమితుల్లోని ఆయా గ్రామాలలో ఎక్సైజ్ దాడుల్లో స్వాధీనం చేసుకున్న 800 లీటర్ల ఎఫ్‌జే వాష్, 18 లీటర్ల ఇడ్లీ, 10కిలోల నల్లబెల్లాన్ని స్వాధీనం చేసుకోగా ముగ్గురు వ్యక్తులపై కేసు నమోదు చేసి అరెస్టు చేసినట్లు ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ ఇన్‌స్పెక్టర్ ఎస్. శ్రీనివాస్ దేవరకొండ ఎస్‌హెచ్‌వో తెలిపారు. గ్రామాల్లో నాటు సారా తయారీ దారులపై ముమ్మరంగా దాడులు నిర్వహించి తయారీ దారులపై కేసులు నమోదు చేస్తామని, గ్రామాల్లో అవగాహన కార్యక్రమాలు ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. ఈ దాడులలో జిల్లా ప్రొహిబెషన్ అండ్ ఎక్సైజ్ అధికారి సంతోష్, టీఎఫ్ నల్గొండ సైదులు, సబ్ ఇన్‌స్పెక్టర్ నర్సింహా, సిబ్బంది పాల్గొన్నారు.

## యువత వ్యాపార రంగంలో అభివృద్ధి చెందాలి: ఎమ్మెల్యే



**ప్రజాపక్షం / కొండమల్లేపల్లి:** యువత వ్యాపార రంగంలో అభివృద్ధి చెందాలని దేవరకొండ ఎంఎల్ఏ నేనావత్ బాలునాయక్ అన్నారు. మంగళవారం ఆయన మండల పరిధిలోని బుడ్డొనితండాకు చెందిన మూడావత్ శంకర్ సుజాత నూతనంగా ఏర్పాటు చేసిన శ్రీ బాలాజీ హోంనీడ్స్‌ను, దేవరకొండ రోడ్డులో కేతావత్ పవన్ నూతనంగా ఏర్పాటు చేసిన వేద శ్రీ మెడికల్ డిస్ట్రిబ్యూటర్స్‌ను ప్రారంభించారు. ఈసందర్భంగా ఎంఎల్ఏ మాట్లాడుతూ నూతనంగా వ్యాపారాలు ఏర్పాటు చేసి ఆర్థికంగా జీవితంలో స్థిరపడదంతో పాటు పది మందికి ఉపాధి కల్పించడం అభినందనీయం అని షాపు యజమానులను అభినందించారు. కొండమల్లేపల్లి మండల కేంద్రంలో వివిధ వ్యాపారాలు ఏర్పాటు చేయడం శుభసూచకం అని అన్నారు. ఈకార్యక్రమంలో పిఏసిఎస్ చైర్మన్ డా. వేణుధర్‌రెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఊట్కూరి వేమన్‌రెడ్డి, జెడ్పిటిసి సలహాదారుడు పసునూరి యుగేందర్‌రెడ్డి, నేరేడుగొమ్ము ఎంపిపి బిక్కునాయక్, ముక్కమల్ల వెంకటయ్యగౌడ్, ఎంపిటిసి జగన్, మాజీ ఎంపిటిసి శంకర్, మాజీ సర్పంచ్ కుంభం శ్రీనివాస్‌గౌడ్, గడ్డం శ్రీరాములు, పంది శ్రీను, మాజీ ఉప సర్పంచ్ గంధం సురేష్, కోట్ల జగదీష్, తోటపల్లి వెంకటయ్య, కోట్ల వెంకటయ్య, పెద్దిశెట్టి సుధాకర్, లాలునాయక్, మధునాయక్, గిరి, లింగయ్య, పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## తనిఖీల్లో పట్టుబడిన నగదు

(మొదటి పేజీ తరువాయి)

ఎన్నికల నిబంధనల మించి నగదు తీసుకువెళ్తున్న గర్దాసు శివకుమార్ నుండి 5,04,569 డబ్బును స్వాధీనం చేసుకున్నట్లు ఎస్సై తెలిపారు. ఎన్నికల నిబంధనలో భాగంగా ఒక వ్యక్తి 50 వేలకు మించి తీసుకువెళ్లకూడదని ఒకవేళ నిబంధనలకు మించి తీసుకువెళ్తున్నట్లయితే సరైన ధ్రువపత్రాలను సమర్పించాలని తెలిపారు.

### వట్టిమర్తి స్టేజి దగ్గర నగదు పట్టివేత

**చిట్యాల:** పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో నిభందనలకు విరుద్ధంగా తరలిస్తున్న డబ్బును చిట్యాల మండలం వట్టిమర్తి స్టేజి దగ్గర మంగళవారం రోజున స్థానిక పోలీసులు, నిఘా బృందం పట్టివేసింది. హైదరాబాద్ నుండి విజయవాడ వైపు వెలుతున్న మూడు వాహనాలలో వేరు వేరు సమయాలలో తనిఖీలు చేప



ట్టిన నిఘా బృందం, స్థానిక పోలీసులకు రూ. 2,39,000 నగదును పట్టుకున్నారు. వీటికి వాహనదారులు సరైన ఆధారాలు చూపకపోవడంతో డబ్బును సీజ్ చేసి నల్లగొండ కలెక్టరేట్‌కు తరలించారు. తనిఖీల సందర్భంగా స్థానిక సిఐ నాగరాజు, ఎస్ఐ సైదాబాబు, ఎన్నికల అధికారి మురళి తదితరులున్నారు.

### ద్విచక్ర వాహనంలో రూ.9,50,000 పట్టుకున్న పోలీసులు

**నార్కట్‌పల్లి:** లోకసభ ఎన్నికల నేపథ్యంలో రూ.50 వేలకు మించి ఆధారి తంగా నగదును వెంట తీసుకోవచ్చునని ఉన్న నియామవళితో మంగళవారం నార్కట్ పల్లి ఎస్ఐ ఎన్ అంతిరెడ్డి ఆధ్వర్యంలో తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా అమ్మనబోలు గ్రామానికి చెందిన సుంకి వెంకటేశ్వర్లు ఏపి29 బిఎల్ 9191 నెంబర్ గల ద్విచక్ర వాహనంపై డబ్బులను తీసుకొని వెళ్తుండగా అట్టి డబ్బులను అమ్మనబోలు ఎక్స్ రోడ్డు వద్ద వాహనాలు తనిఖీ చేస్తుండగా 9,50,000 రూపాయలు స్వాధీనం చేసుకున్నట్లు ఎస్ఐ తెలిపారు. ఇట్టి డబ్బులను డిస్ట్రిక్ట్ ట్రెజరీ ఆఫీస్ నల్లగొండకు తదుపరి చర్య నిమిత్తం పంపించినట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో హెడ్ కానిస్టేబుల్ రమేష్, కానిస్టేబుల్ గిరి లు పాల్గొన్నారు.



## మరిన్ని పతకాలు సాధించాలి

### అంతర్జాతీయ క్రీడాకారుడిని అభినందించిన రాచకొండ సిపి

**ప్రజాపక్షం/భువనగిరిరూరల్:** భువనగిరి కలెక్టరేట్లో రాచకొండ కమిషనర్ డాక్టర్ తరుణ్ జోషి ఐపిఎస్ అథ్లెటిక్స్‌లో బంగారు పతకం సాధించిన హెడ్ కానిస్టేబుల్ అంబోజు అనిల్ కుమార్‌ని అభినందించారు. ఫిబ్రవరి నెలలో 22 నుంచి 25 వరకు థాయిలాండ్ దేశములో జరుగుతున్న 28వ ఏషియన్ మాస్టర్స్ అథ్లెటిక్స్ ఛాంపియన్‌షిప్ 2024(ఏఎంఏ)లో 45 సంవత్సరాల విభాగములో నాలుగు పతకాలు (1 బంగారు పతకం, 3 కాంస్య పతకాలు) సాధించారు. అందులో 400 మీటర్లలో బంగారు పతకం, 800 మీటర్లు,1500 మీటర్లు, 5000 మీటర్లు పరుగుపందంలో కాంస్య పతకాలు సాధించారు. ఈ కార్యక్రమంలో భువనగిరి డిసిపి ఎం.రాజేష్ చంద్ర ఐపిఎస్, ఏఆర్ అడిషనల్ డిసిపి బి.వినోద్ కుమార్, ఏఆర్ ఏసిపి సిహెచ్.మహేశ్వర్, రిజర్వ్ ఇన్‌స్పెక్టర్‌లు కె.వెంకటేశ్వర్లు, ఎం.శేఖర్, సిహెచ్.శ్రీకాంత్, డి.శ్రీనివాస్, ఇతర పోలీసు ఉన్నత అధికారులు అభినందించారు. అలాగే రాబోయే రోజులలో మరిన్ని పతకాలు సాధించి పోలీస్ డిపార్ట్మెంట్‌కు మంచి పేరు తీసుకురావాలని మిగతా వారికి ఆదర్శంగా నిలవాలని రాచకొండ సీపీ తరుణ్ జోషి ఆకాంక్షించారు.

## ఎండిన పంటలకు నష్టపరిహారం అందించాలి

### సిపిఐ మండల కార్యదర్శి సిలివేరు దుర్గయ్య

**ప్రజాపక్షం/తుర్కపల్లి:** రెక్కాడితే గాని డొక్కాడని రైతుల పరిస్థితి దినదిన గండంగా మారిందని, ఆరుగాలం శ్రమించి పంటలు వేస్తే సాగునీరు లేక పంటలు ఎండి దిక్కుతోచని స్థితిలో ఉండి, ఎండిన పంటలకు నష్టపరిహారం అందించి రైతులను ఆదుకోవాలని సిపిఐ మండల కార్యదర్శి సిలివేరు దుర్గయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. తుర్కపల్లి మండలంలో అనేక గ్రామాల్లో పంట ఎండిపోయి రైతులు ఆగమయ్యారని ఆవేదన వ్యక్తంచేశారు. రైతులకు రైతు భరోసా ఇస్తామని చెప్పిన కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతి రైతుకు న్యాయం చేయాలని కోరారు. ప్రభుత్వం ప్రజలకిచ్చిన గ్యారెంటీలు పక్కాగా అమలు చేయాలని, రైతులకు ఋణమాఫీ పూర్తి స్థాయిలో అమలు చేయాలని డిమాండ్ చేశారు.

## వరి ధాన్యానికి రూ. 500 బోనస్ ఇవ్వాలి

**ప్రజాపక్షం / సూర్యాపేట కలెక్టరేట్:** రైతులు పండించిన వరి ధాన్యాన్నికి ప్రతి క్వింటాకు ప్రభుత్వం రూ. 500 బోనస్ ఇవ్వాలని, ఎన్నికల ముందు కాంగ్రెస్ ప్రకటించిన రైతు రుణమాఫీని అమలు చేయాలని బిఆర్ఎస్ ప్రజాప్రతినిధులు, నాయకులు డిమాండ్ చేశారు. మంగళవారం బిఆర్ఎస్ అధినేత కేసీఆర్ పిలుపుతో రైతు సమస్యలను పరిష్కరించాలని జిల్లా కలెక్టరే కార్యాలయంలో జిల్లా పరిపాలన అధికారికి వినతిపత్రం సమర్పించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రజలు, రైతులకు సాగునీరు, విద్యుత్ అందించడంలో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విఫల మైందన్నారు.

పంటలు ఎండిపోయిన రైతులకు ప్రభుత్వం ఎకరానికి రూ. 25వేలు, వరి ధాన్యం క్వింటాకు రూ. 500 బోనస్‌తో పాటు రైతు రుణమాఫీ చేసి రైతులను ఆదుకోవాలన్నారు. వినతిపత్రం అందజేసిన వారిలో మున్సిపల్ చైర్ పర్సన్ పెరుమాళ్ళ అన్నపూర్ణ, జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ నిమ్మల శ్రీనివాస్ గౌడ్, జెడ్పిటిసి జీడి భిక్షం, ఎంపిపి నెమ్మాది భిక్షం, మున్సిపల్ వైస్ చైర్మన్ పుట్ట కిషోర్, వైఎస్ ఎంపిపి రామసాని శ్రీనివాస నాయుడు, బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## కఠిన చర్యలు తీసుకుంటాం

(మొదటి పేజీ తరువాయి)

గురిచేసే ఇతర నిషేధిత వస్తువులను పట్టుకోవడానికి అవసరమైన చోట్ల మరిన్ని చెక్ పోస్టులను ఏర్పాటు చేయాలని ఈ సందర్భంగా కమిషనర్ సూచించారు. విజిబుల్ పోలీసింగ్ కు అధిక ప్రాధాన్యం ఇవ్వాలన్నారు. అధికారులు సంబంధిత పోలీస్ స్టేషన్ పరిధిలోని పోలింగ్ కేంద్రాలపై పూర్తిగా అవగాహన కలిగి ఉండి, ఎన్నికల నిర్వహణలో క్రిటికల్ పోలింగ్ కేంద్రాలు, వల్నరబుల్ పోలింగ్ ప్రాంతాల పట్ల గుర్తింపు పట్ల స్పష్టతతో ఉండాలని చించారు. ఆయా స్టేషన్ల సిబ్బంది పనితీరు గురించి తెలుసుకున్నారు. వృద్ధులు, మహిళల పట్ల నేరాలకు పాల్పడే వారి పట్ల కఠినంగా వ్యవహరించాలని ఆదేశించారు, వారి ఫిర్యాదులకు తక్షణమే స్పందించి సత్వర న్యాయం చేకూర్చాలని సూచించారు. ఈ కార్యక్రమంలో యాదాద్రి భువనగిరి డీసీపీ రాజేశ్ చంద్ర, అడిషనల్ డీసీపీలు, ఏసీపీలు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# కల్లు గీత కార్మికుల సమస్యలను పరిష్కరించాలి



**ప్రజాపక్షం / రామన్నపేట:** కల్లు గీత కార్మికుల సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని కల్లుగీత కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు బావండ్లపల్లి బాలరాజు అన్నారు. మంగళవారం సర్వాయిపాపన్నగౌడ్ 314వ వర్ధంతి సందర్భంగా మండల కేంద్రంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కల్లు గీత కార్మికులకు ప్రభుత్వం వెంటనే రూ.5వేల కోట్లను కేటాయించి వృత్తి రక్షణలో భాగంగా సేఫ్టీ మోకులు ఇవ్వాలని, ప్రతి గ్రామంలో ఐదు ఎకరాల భూమిని కేటాయించి ఈత, తాటి చెట్లను పెంచాలని, పెండింగ్‌లో ఉన్న ఎక్స్‌గ్రేషియా చెల్లించి నూతన సభ్యత్వాలు ఇవ్వాలని కోరారు. కార్యక్రమంలో నాయకులు కూనూరు మల్లేశం, సురివి హరిబాబు, బాలగోని మల్లయ్య, గంగాపురం వెంకటయ్య, కూనూరు శ్రీనివాస్, మునుకుంట్ల లెనిన్, కృష్ణయ్య, యాదయ్య, వెంకటేశం, లక్ష్మీ నారాయణ, రమేష్, ఆంజనేయులు, లింగయ్య, రామలింగయ్య, సాయి, నరసింహా, మహాలింగం, రాజు, సైదులు, చిన్నయాదయ్య, సత్తయ్య, మల్లేశం తదితరులు పాల్గొన్నారు. అదేవిధంగా మండలంలోని కక్కిరేణి గ్రామంలో సర్వాయి పాపన్నగౌడ్ వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి సామాజిక కార్యకర్త వేముల సైదులు పూలమాలలు వేసి నివాళులర్పించి మాట్లాడారు. కార్యక్రమంలో గుండాల మల్లేష్, ఈదులకంటి గణేష్, చింతల నరేందర్, కన్నెబోయిన యాదయ్య, మల్లేష్, వేముల సుధాకర్, శివరాం తదితరులు పాల్గొన్నారు.

## లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో అంతర్జాతీయ బాలల పుస్తక దినోత్సవం



**ప్రజాపక్షం / నేరేడుచర్ల:** మండలంలోని కల్లూరు ప్రాథమిక పాఠశాలలో అంతర్జాతీయ బాలల పుస్తక దినోత్సవ కార్యక్రమాన్ని నేరేడుచర్ల లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలోమంగళవారం పాఠశాల హెచ్‌ఎం బియ్యాల వెంకటనరసయ్య అధ్యక్షతన నిర్వహించారు. నేరేడుచర్ల లయన్స్ క్లబ్ అధ్యక్షుడు చల్లా ప్రభాకర్‌రెడ్డి విద్యార్థులకు పుస్తకం చదువు కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పిల్లలు చదువు ద్వారా అవగాహన,ఆలోచనను,జ్ఞాపకశక్తిని పొందుతారన్నారు. చదువు ద్వారా ఏమైనా సాధించవచ్చు న్నారు. ప్రతి తరగతి నుండి పుస్తక పఠనం స్పష్టంగా చదివిని ఆరుగురు విద్యార్థులకు క్లబ్ ఆధ్వర్యంలో పరీక్షా ఫ్యాడ్లను అందచేశారు. క్లబ్ కార్యదర్శి జిలకర రామస్వామి, ఉపాధ్యాయులు గోనె రామారావు,పసుపులేటి వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

## ఆంజనేయస్వామికి ప్రత్యేక పూజలు



**ప్రజాపక్షం / హుజూర్‌నగర్ రూరల్:** మండలంలోని బూరుగడ్డలోని శ్రీ ఆదివరాహ లక్ష్మీ నృరసింహ వేణుగోపాలస్వామి దేవాలయంలో వేంచేసియున్న క్షేత్రపాలకుడైన ఆంజనేయస్వామివారికి ఆలయ అర్చకులు ముడుంబై హరీష్‌కుమారచార్యులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్వామివారికి పంచామృతాభిషేకం, 108 తమలపాకులచే ఆకుపూజ, గంధ సింధూరము, పానకం, వడపప్పు, పండ్లు, నారికేళము, పులిహోర, ప్రసాద నివేదనలతో పూలతో అలంకరణ చేసి పూజలు చేశారు. కార్యక్రమంలో కుంట వెంకటేశ్వర్లు, రంగరామానుజన్, ఆలయ ఈవో ఎమ్.పి లక్ష్మణ్‌రావు, ఆలయ అర్చకులు ముడుంబై హరీష్‌కుమారచార్యులు, ఆలయ సిబ్బంది గోవిందరెడ్డి, కిరణ్‌గౌడ్, రమేష్, ఉపేందర్, భక్తులు పాల్గొన్నారు.

## స్నేహితుడి జ్ఞాపకార్థం చల్లని మజ్జిగ పంపిణీ

**ప్రజాపక్షం/హుజూర్‌నగర్:** పట్టణానికి చెందిన వంగవీటి వరప్రసాద్ జ్ఞాపకార్థం మిత్రబృందం సభ్యులు మంగళవారం ఇందిరాసెంటర్‌లో బాటసారుల సేదాతీర్చడానికి చల్లని మజ్జిగను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ స్నేహితుడికి గుర్తుగా మజ్జిగను పంపిణీ చేసినట్లు వారు తెలిపారు.కార్యక్రమంలో మిత్రబృందం సభ్యులు కాకి శ్రీధర్, వంగవీటి రూపేష్ కుమార్, పందిరి గోపిరెడ్డి,బూరుగు శ్రీనివాస్,కుక్కడపు కోటేశ్వరరావు, ఉప్పల రామనరేష్ పాల్గొన్నారు.

## పేదల పక్షాన పోరాడే జహంగీర్‌ను గెలిపించండి




**ప్రజాపక్షం/ రామన్నపేట:** పేద ప్రజల పక్షాన నిత్యం పోరాడే సీపీఎం పార్లమెంట్ అభ్యర్థి ఎండి.జహంగీర్‌ను ఆదరించి గెలిపించాలని సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు మేక అశోక్‌రెడ్డి అన్నారు. మంగళవారం స్తానిక పార్టీ కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ చిన్నతనం నుంచే రామన్నపేట ప్రాంతంలో విద్యార్థి సంఘం నుంచి ఎదిగి ప్రజానాట్యమండలి డివిజన్ కార్యదర్శిగా అనేక గ్రామాల్లో కళారూపాల ద్వారా ప్రజలను చైతన్యం చేశాడని, అక్షర కళాయాత్ర ద్వారా అనేక మందికి చదువును నేర్పించి గ్రామీణ కళాకారులను తయారు చేశాడని, 25 సంవత్సరాల వయస్సులోనే మునిపంపుల గ్రామానికి సర్పంచ్‌గా గెలిచి మండలంలో ఆదర్శ గ్రామంగా నిలిపి అభివృద్ధి చేశాడన్నారు. సీపీఎం డివిజన్ కార్యదర్శిగా ఈ ప్రాంతంలో ఇండ్లు లేని పేదలకు ఇండ్ల స్థలాల కోసం, కూలీ రేట్ల పెంపు కోసం, సామాజిక వివక్షతకు వ్యతిరేకంగా పోరాటాలు చేశారన్నారు. ధర్మారెడ్డి, పిలాయిపల్లి కాల్వల సాధన కోసం, మూసీ నది ప్రక్షాళన, సమగ్ర అభివృద్ధి కోసం అనేక సార్లు పాదయాత్రలు నిర్వహించి ప్రభుత్వాలకు కనువిప్పు కలిగించాడన్నారు. 35 సంవత్సరాలుగా ప్రజలే ప్రాణంగా ఉంటూ పేదల గొంతుకగా నిలిచే కమ్యూనిస్టు పార్టీకి సారధ్యం వహిస్తూ భువనగిరి ఎంపీ అభ్యర్థిగా నిలబడుతున్న జహంగీర్‌ను రాజకీయాలకు అతీతంగా ప్రజలు ఓట్లు వేసి గెలిపించాలన్నారు. ప్రజాస్వామ్యాన్ని, రాజ్యాంగాన్ని, మానవ విలువల్ని ధ్వంసం చేస్తున్న బీజేపీని ఓడించి కష్టజీవుల పక్షం నిలిచే సీపీఎం అభ్యర్థిని గెలిపించాలన్నారు. కార్యక్రమంలో సీపీఎం జిల్లా కమిటీ సభ్యులు జల్లెల పెంటయ్య, మండల కార్యదర్శి బొడ్డుపల్లి వెంకటేశం, ఎంపీపీ నాగటి ఉపేందర్, మండల కార్యదర్శి వర్గ సభ్యులు గాదె నరేందర్, గన్నెబోయిన విజయభాస్కర్, పిట్టల శ్రీనివాస్, పల్లె సత్యం, అప్పం సురేందర్ తదితరులు పాల్గొన్నారు.

## గెలుపే లక్ష్యంగా పని చేయాలి



**ప్రజాపక్షం / మోత్కూర్:** బిజెపి పార్లమెంట్ అభ్యర్థి డాక్టర్ బోరనర్సయ్య గౌడ్ గెలుపే లక్ష్యంగా పనిచేయాలని బిజెపి పట్టణ అధ్యక్షులు పోచం సోమయ్య కార్యకర్తలకు పిలుపునిచ్చారు. మంగళవారం మోత్కూర్ ఎస్‌విఎం స్కూల్లో ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో మాట్లాడుతూ పార్లమెంట్ అభ్యర్థి బోర నర్సయ్య గౌడ్ పిలుపు కోసం, ప్రతి బూతు కమిటీ ప్రతిష్టంగా ఏర్పాటు చేసి, మోడీ సంక్షేమ పథకాలను గడపగడపకు ప్రచారం చేయాలని కోరారు. బూర గెలుపు కోసం పార్టీలకతీతంగా అన్ని కుల సంఘాలు ఆయన గెలుపు కోసం కృషి చేయాలని అన్నారు. అనంతరం కార్యకర్తలకు ఎన్నికల సంబంధించిన వివిధ బాధ్యతలు అప్పగించారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకుల కొనతం నాగార్జున రెడ్డి దొంతి నరసింహారెడ్డి, గౌరు శ్రీనివాస్, చేకూరి మల్లేశం, మరాటి అంజయ్య, ముత్తినేని తిరుమలేష బీసు మధు, కందుకూరి ప్రకాష్, దంతూరి భాను, ఎడ్ల రాము, అన్నపు సత్యనారాయణ, జినుకల దశరథ, సజ్జన్న మనోహర్, నెలిగొండ మచ్చగిరి, పోల్కం శివ నీలికొండ మహేష్, మల్లె పోయిన మచ్చగిరి తదితరులు పాల్గొన్నారు.

## నూతన జాతీయ విద్యా విధానం రద్దు చేయాలి




**ప్రజాపక్షం/మోత్కూర్:** నూతన విద్యా విధానం రద్దు చేయాలని ఎస్‌ఎఫ్‌ఐ జిల్లా అధ్యక్షులు బుర్రు అనిల్ కుమార్ డిమాండ్ చేశారు. మంగళవారం భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్‌ఎఫ్‌ఐ నాలుగవ మండల మహాసభలను స్థానిక ఎస్సీ హాస్టల్లో నిర్వహించారు. ఈ సమావేశంలో మోత్కూర్ మండల అధ్యక్షుడుగా వంశీకృష్ణ, కార్యదర్శిగా ఇంజ ప్రశాంత్‌ను ప్రకటించారు. ఈ సందర్భంగా బుర్రు అనిల్ కుమార్ మాట్లాడుతూ దేశవ్యాప్తంగా విద్యను కాశాయికరణ చేస్తూ నూతన జాతీయ విద్యా విధానం పేరుతో విద్యార్థులను చదువులకు దూరం చేసే విధంగా కేంద్రంలో అధికారంలో ఉన్నటువంటి నరేంద్ర మోడీ ప్రభుత్వం చేస్తున్నటువంటి కుట్రని అన్నారు. యాదాద్రి భువనగిరి జిల్లా ఈనెల 12, 13 తేదీల్లో యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలో జరిగే ఎస్‌ఎఫ్‌ఐ జిల్లా మహాసభలను జయప్రదం చేయాలని కోరారు. మండల ఉపాధ్యక్షుడు వెంకటేష్, సహాయ కార్యదర్శి మడికంటి అనిల్, సంపత్, విష్ణు, తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ ఎంపి అభ్యర్థి కిరణ్ కుమార్‌ను కలిసిన నాయకులు

**ప్రజాపక్షం/భువనగిరిరూరల్:** భువనగిరి పార్లమెంట్ అభ్యర్థి చామాల కిరణ్ కుమార్ రెడ్డిని కాంగ్రెస్ పార్టీ నాయకులు హిరకర్ శ్రీను ఆధ్వర్యంలో భువనగిరిలో మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా భువనగిరి పార్లమెంట్ అభ్యరి ని భారీ మెజారిటీతో గెల్పించుకుంటాం అని తెలిపారు. ఈ కార్యక్రమంలో సేవాదళ్ రాష్ట్ర కార్యదర్శి పిట్టల బాలరాజ్, ఆలేరు ఎంపీటీసీ అరె ప్రశాంత్ గౌడ్, సిద్దులు, బాలయ్య, సిద్దులు, కరీం, మనహర్, నర్సింహా యాదవ్, సాయి తదితరులు పాల్గొన్నారు.

## రోడ్లకు మరమ్మతు చేయించాలని వినతి



**ప్రజాపక్షం / యాదగిరిగుట్ట :** యాదగిరిగుట్ట పట్టణం లో మెయిన్ రోడ్ నుండి పాత గుట్ట వరకు, మెయిన్ రోడ్ నుండి యాదగిరిపల్లి వరకు గల రోడ్డు పూర్తిగా ధ్వంసం అయినందున వాహనదారులు భక్తులు తీవ్రా ఇబ్బంది కలుగుతుంది. దీనిని దృష్టిలో పెట్టుకుని బీజేపీ పట్టణ శాఖ ఆద్వర్యంలో మున్సిపల్ కమిష్నర్ యాదగిరిగుట్టా కలిసి అట్టి రోడ్‌లను మరమత్తు చేయవలసిందిగా వినతి పత్రం ఇవ్వడం జరిగింది. దీంతో పాటు ఎండాకాలంలో పట్టణంలో నీటి సమస్య రాకుండా చర్యలు తీసుకోగలరని చెప్పడం జరిగింది. పట్టణ అధ్యక్షుడు కర్రే ప్రవీణ్ కుమార్ ఉపాధ్యక్షులు బండారపు మల్లేష్ బోడ సురేష్, కార్యదర్శి నల్లవాసు దేవరెడ్డి, దొమ్మట ప్రభాకర్, జెల్లా భాను, శ్రీశైలం, సుధగని శివ, గడ్డమీది శ్రీకాంత్, సంద శివ, కర్రే శ్యామ్, ఆకుల దేవేందర్, దొమ్మట నరేష్, కొన్నే ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

## కార్యకర్త కుటుంబానికి ఆర్థిక సహాయం

**ప్రజాపక్షం / ఆత్మకూర్ (ఎం):** మండల కేంద్రానికి చెందిన యువజన కాంగ్రెస్ నాయకులు పోలేపాక గణేష్, ప్రశాంత్‌ల నానమ్మ పోలేపాక సత్తెమ్మ అనారోగ్యంతో మృతి చెందారు. మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు యాస లక్ష్మారెడ్డి, తాజా మాజీ సర్పంచ్ జన్నాయికోడె నగేష్ పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం మృతురాలి కుటుంబానికి రూ.5000 ఆర్థిక సహకారాన్ని అందించి తమ ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ అద్యక్షులు పోతగానీ మల్లేశం, తాజా మాజీ వార్డ్ మెంబర్ కోరే మల్లేష్, నాయకులు జన్నాయికోడె యుగంధర్, దొంతరబోయిన భాస్కర్, మల్లం మనిదీప్, మొలుగూరి రాజు, తొండల అనిల్, లోడి మహేష్, ఉగ్గె ప్రమోద్ తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి ఎల్‌ఒసి అందజేసిన ఎంఎల్‌ఎ



**ప్రజపక్షం / భూదాన్ పోచంపల్లి:** మండల పరిధిలోని రామలింగంపల్లి తండాకు చెందిన దివ్యాంగుడు రామావత్ నాయక్‌కు భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి రూ.2 లక్షల ఎల్‌ఓసి చెక్కును మంగళవారం అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు పాక మల్లేష్ యాదవ్, డిసిసి వైస్ ప్రెసిడెంట్ సామ మధుసూదన్ రెడ్డి, మండల కాంగ్రెస్ ఉపాధ్యక్షులు చింతల శ్రీశైలం, మండల సహాయ కార్యదర్శి మండల వెంకటయ్య, గ్రామ శాఖ అధ్యక్షులు బంటు గణేష్, వార్డు నెంబర్ గంగాదేవి కొండలు, మండల నరసింహ్మా, శ్రీను నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## ఎండిన పంటలకు ఎకరానికి రూ.25వేలు ఇవ్వాలి

**ప్రజాపక్షం/చివ్వేంల:** జిల్లాలో ఎండిపోయిన వరి పంటలకు ఎకరానికి రూ. 25వేల చొప్పున ప్రభుత్వం రైతులకు నష్టపరిహారం అందించాలని మాజీ ఎంపిపి రౌతు నర్సింహ్మారావు అన్నారు. మంగళవారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ రైతులు పండింటిన ధాన్యానికి క్వింటాకు రూ. 500ల బోనస్ అందించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ రైతులకు ఇచ్చిన రైతు భరోసా, రైతు రుణమాఫీ హామీలను వెంటనే అమలు చేయాలన్నారు. ప్రభుత్వ అసమర్ధతతో రాష్ట్రంలో కరవు నెలకొందని అన్నారు. రైతాంగ సమస్యలను పరిష్కరించడంలో పాలకులు పూర్తిగా విఫలమయ్యారని అన్నారు. ఈ సమావేశంలో నాయకులు భూక్యా నాగు నాయక్, రాములు, కోటేష్, హరీష్, దిలీప్, భిక్షం, ఉపేంద్రచారి, నాగరాజు, భిక్షం, పుల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఒక్క నూతన ప్రాజెక్టయినా తెచ్చి అభివృద్ధికి కృషి చేశారా?



ప్రజాపక్షం / కోదాడ: నల్లగొండ ఎంపిగా పనిచేసిన మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి తన హయాంలో ఒక్క నూతన ప్రాజెక్టు అయినా తెచ్చి పార్లమెంట్ నియోజకవర్గ అభివృద్ధి చేశారా అని బిజెపి నల్లగొండ ఎంపి అభ్యర్థి శానంపూడి సైదిరెడ్డి ప్రశ్నించారు. మంగళవారం పట్టణంలో జరిగిన బిజెపి నియోజకవర్గ ముఖ్య నాయకుల సమావేశంలో ఆయన మాట్లాడారు. అనంతరం జరిగిన ప్రెస్‌మీట్‌లో ఆయన మాట్లాడుతూ దేశంలో కాంగ్రెస్,బిఆర్‌ఎస్ పార్టీలు వారసత్వ రాజకీయాలకు పెద్దపీట వేస్తున్నాయని విమర్శించారు. నల్లగొండ జిల్లాలో మూడు కుటుంబాల చేతుల్లోనే రాజకీయాలు నడుస్తున్నాయన్నారు. ఫోన్ ట్యాపింగ్, లిక్కర్ కేసులో ఎమ్మెల్సీ కవిత అరెస్టుతో టిఆర్‌ఎస్ ప్రతిష్ఠ పూర్తిగా దిగజారిపోయిందన్నారు. దేశంలో మోడీ గాలీ విస్తున్నదని పదేళ్ల కాలంలో దేశం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందింద న్నారు. రానున్న ఎన్నికల్లో ఘన విజయం సాధించిన ఆయన మరోసారి ప్రధానమంత్రి కావడం ఖాయమన్నారు. దేశంలో యువతకు ఉపాధి, ఉద్యోగ అవకాశాలు కల్పించిన ఘనత మోడీకి దక్కుతుందన్నారు. దేశ భవిష్యత్తు ,దేశ భద్రత మోడీతోనే సాధ్యమని ప్రజలు విశ్వసిస్తున్నారని అన్నారు. దేశంలో ఇండియా కూటమి మతతత్వ రాజకీయాలతో ప్రజలను రెచ్చగొట్టి ఎన్నికల్లో లబ్ధిపొందేందుకు ప్రయత్నిస్తుందని ఆరోపించారు. అయోధ్య రామమందిరాన్ని ప్రధాని మోడీ తన పరిపాలన దక్షతతో ఎలాంటి అవాంతారాలు లేకుండా పూర్తి చేశారన్నారు. 370 ఆర్టికల్ రద్దుతో జమ్ముకాశ్మీర్‌లో ప్రజలు ప్రశాంతంగా జీవించ గలుగుతున్నారన్నారు. తెలంగాణ రాష్ట్ర అభివృద్ధికి బిజెపి కట్టుబడి ఉందన్నారు. రాష్ట్ర అభివృద్ధికి కేంద్రం ఇచ్చిన నిధులను దారి మళ్లించారని ఆరోపించారు. రాష్ట్రంలో రైతులు పంటలు పంటలు ఎండిపోయే పరిస్థితి వచ్చిన ప్రభుత్వం ఎలాంటి చర్యలు తీసుకోవట్లేదన్నారు. పంటలు నష్టపోయిన రైతులకు ఎకరాకు రూ.30వేలు అందించాలని ఆయన డిమాండ్ చేశారు. పార్లమెంట్ ఎన్నికల్లో బిజెపికి ఓటు వేసి గెలిపించాలని ఆయన ప్రజలను కోరారు. కార్యక్రమంలో బిజెపి జిల్లా అధ్యక్షుడు బొబ్బ భాగ్యరెడ్డి, ప్రధాన కార్యదర్శి అక్కిరాజు యశ్వంత్, అసెంబ్లీ కన్వీనర్ కనగాల నారాయణ, రాష్ట్ర నాయకులు కనగాల వెంకటరామయ్య, నూనె సులోచన, వంగవీటి శ్రీనివాసరావు, బొలిశెట్టి కృష్ణయ్య, అంజియాదవ్, జిల్లా నాయకులు చిలుకూరు శ్రీనివాస్, రవికుమార్, కృష్ణప్రసాద్ పాల్గొన్నారు.

## వేసవిలో ప్రజలు జాగ్రత్తగా ఉండాలి: డిఎంహెచ్‌ఓ



ప్రజాపక్షం / నూతనకల్: వేసవిలో రోజు రోజుకు ఎండలు తీవ్ర స్థాయిలో పెరగడంతో ప్రజలు జాగ్రత్తగా ఉండాలని జిల్లా వైద్యాధికారి డాక్టర్ కోటాచలం అన్నారు. మంగళవారం మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలు పలచని కాటన్ దుస్తులు ధరించాలని, మధ్యాహ్న సమయంలో ప్రజలు, వృద్ధులు, చిన్నపిల్లలు బయటికి రావద్దని సూచించారు. అనంతరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ప్రతి మంగళవారం నిర్వహించి ఆరోగ్య మహిళ కార్యక్రమాన్ని, రికార్డులను తనిఖీ చేశారు. ఈ కార్యక్రమంలో మండల వైద్యాధికారి కీసర ఆశ్రిత, పిహెచ్‌ఎన్ తారమ్మ, సూపర్‌వైజర్ చిన్ని, ఎంఎల్ హెచ్‌పిలు, సిస్టర్లు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభం



ప్రజాపక్షం / నార్కట్‌పల్లి : వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రతి రైతు సద్వినియోగపరుచుకోవాలని డిఆర్‌డిఏ పిడి శారద అన్నారు. మండలంలోని వివిధ గ్రామాలలో వ్యవసాయ అధికారి గిరి ప్రసాద్, ఏపిఎం శ్రీదేవి లతో కలిసి ఐకెపి సెంటర్లను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఐకెపి సెంటర్లను ప్రతి రైతు సద్వినియోగపర్చుకోవాలని తెలిపారు. అదే విధంగా కేంద్రం లో పోసిన దాన్యమును దొంగల బెడద నుండి వారు పండించిన ధాన్యం ను కాపాడుకునే బాధ్యతను ప్రతి రైతు తీసుకోవాలని కోరారు. అదే విధంగా ఐకెపి సెంటర్కు తీసుకువచ్చే ధాన్యమును తాలు లేకుండా శుభ్రపరిచి తీసుకురావాలని సూచించారు. మండలంలోని నెమ్మాని, జువ్వి గూడెం, శాపల్లి, నక్కలపల్లి, బజకుంట, పల్లెపహాడ్, అక్కెనపల్లి, తొండ్లయి, మాండ్రా, తిరుమలగిరి గ్రామాల లో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో ఏ ఈ ఓ విష్ణువర్ధన్ రెడ్డి, సి సి జ్యోతి, వి బి కె నూర్జహాన్, ఐ కె పి సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## నెల్లుట్ల లింగస్వామిపై కేసు నమోదు



ప్రజాపక్షం / సూర్యాపేట రూరల్: సూర్యాపేట నియోజకవర్గ యువజన కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, 8వ వార్డు కౌన్సిలర్ సోమలక్ష్మీ కుమారుడు నెల్లుట్ల లింగస్వామిపై సూర్యాపేట రూరల్ పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు అయ్యింది. మార్చి 31న సూర్యాపేట పట్టణంలోని సీతారాంపురం ప్రాంతానికి చెందిన షేక్ అబ్బాస్, లింగస్వామిలు ఇరువురు సతీష్ నాయుడు అనే మిత్రుడు మరణించగా దశదిన కర్మలకు హాజరు అయ్యేందుకు వెళ్తు మార్గమధ్యలో మద్యం సేవించారు. మద్యం మత్తులో లింగస్వామి అబ్బాస్‌తో ఘర్షణకు దిగాడు. మాట మాట పెరిగి చంపుతానని బెదిరించాడు. ఈ క్రమంలో తాపీ మేస్త్రీల సంఘం పట్టణ అధ్యక్షులు వల్దాస్ శ్రీను కుమారుడుతో అబ్బాస్ లింగస్వామితో జరిగిన ఘర్షణ గురించి చెప్పి బాధపడ్డాడు. ఎందుకిలా చేశావని లింగస్వామిని అడిగేందుకు కుసుమవారిగూడెంలోని అతని ఇంటికి వెళ్లారు. మద్యం మత్తులో ఉన్న లింగస్వామి వారిపై మరో మా రు దాడికి యత్నించి దుర్భాషలాడాడు. దీంతో అబ్బా స్ రూరల్ పోలీసులకు లింగస్వామిపై చరవాణిలో బందించిన ఆధారాలతో ఫిర్యాదు చేయగా పోలీసులు అతనిపై సెక్షన్ 324, 506ల కింద కేసు నమోదు చేసినట్లు ఎస్‌ఐ బాలు నాయక్ తెలిపారు. ఇదిలా ఉండగా లింగస్వామి సంఘటన జరిగిన రోజు రూరల్ సిఐ సురేందర్ రెడ్డికు ఫోన్ చేయగా మాజీ సిఎం కేసీఆర్ పర్యటనలో బందోబస్తులో ఉండగా స్పందించలేదు. అదే రోజు రాత్రి మరోమారు ఫోన్ చేసి నేను అధికార పార్టీ నాయకుని, మా తల్లి సూర్యాపేట మున్సిపాలిటిలో గౌరవ కౌన్సిలర్ అంటూ వారిపై కూడా రెచ్చిపోయి నానా మాటలన్నట్లు సమాచారం.

## బార్ అసోసియేషన్ వైస్ ప్రెసిడెంట్‌గా జక్కుల నాగేశ్వరరావు



ప్రజాపక్షం / హుజూర్‌నగర్: సూర్యాపేట జిల్లా హుజూర్‌నగర్ బార్ అసోసియేషన్ ఎన్నికల్లో వైస్ ప్రెసిడెంట్‌గా జక్కుల నాగేశ్వరరావును ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మంగళవారం బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో ఉపాధ్యక్షుడిగా జక్కుల నాగేశ్వరరావు పదవీ బాధ్యతలు స్వీకరించారు.ఈ సందర్భంగా బార్ అసోసియేషన్ అధ్యక్షుడు సాముల రాంరెడ్డి ఆధ్వర్యంలో ఉపాధ్యక్షుడు జక్కుల నాగేశ్వరరావును గజమాలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భవిష్యత్తులో మరిన్ని ఉన్నత పదవులు ఆకాంక్షించారు. బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో న్యాయవాదుల సంక్షేమానికి కృషి చేస్తానని వారి సమస్యల పరిష్కారంలో వెన్నంటి నిలుస్తానన్నారు. అనంతరం బార్ అసోసియేషన్ ఉపాధ్యక్షుడిగా ఎన్నికైనా జక్కుల నాగేశ్వరరావును బార్ అసోసియేషన్ నాయకులతో పలువురు ప్రముఖులు అభినందించి సన్మానించారు. కార్యక్రమంలో బార్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి జక్కుల వీరయ్య, కాల్వ శ్రీనివాసరావు, శ్రీనివాసుల రవికుమార్, నట్టె సత్యనారాయణ, అంబటి శ్రీనివాసరెడ్డి, చెనగాని యాదగిరి, నగేష్‌రాథోడ్, రామలక్ష్మారెడ్డి, నారాయణరెడ్డి, అంజయ్య, రాఘవరావు, సైదాహుస్సేన్, పసుపులేటి వీరూ, నాగేశ్వరరావు, అడ్వకేట్లు పాల్గొన్నారు.

## మతోన్మాద బిజెపిని ఓడించాలి



ప్రజాపక్షం / సూర్యాపేట: రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో మతోన్మాద బిజెపిని ఓడించాలని ఎంసిపిఐయు రాష్ట్ర కార్యదర్శి గాదగోని రవి అన్నారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ కమ్యూనిస్టులు బలహీనపడడంతో దేశం ఆర్థికంగా వెనకబడిందని ఆవేదన వ్యక్తం చేశారు. వామపక్షాలు బలంగా ఉంటే రైతులకు గిట్టుబాటు ధరతో పాటు నిరుద్యోగ సమస్య, అందరికి సమాన విద్య, ఉద్యోగం అందుబాటులో ఉంటుందని అన్నారు. బిజెపి పాలనలో ఎస్‌సి, ఎస్‌టి, మైనార్టీలపై దాడులు పెరిగాయని, ప్రశ్నించే వారిపై అక్రమ కేసులు పెట్టి జైల్లో పెడుతున్నారని అన్నారు. అనంతరం కామ్రేడ్ లింగంపల్లి రాములు వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఏపూరి సోమన్న అధ్యక్షతన జరిగిన సమావేశంలో పార్టీ నాయకులు మట్టయ్య, కుంభం సుకన్య, బచ్చు కోటయ్య, సుధీర్, పెద్ద నరసయ్య, సంతోష్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## ఎండలు ముదురుతున్న నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

ప్రజాపక్షం / గుండాల: ఎండలు ముదురుతున్న నేపథ్యంలో మండల వ్యాపంగా ప్రజలు అప్రమత్తంగా ఉండాలని మండల వైద్యాధికారి డా. హేమావతి ప్రజలకు సూచించారు. ఈ సందర్భంగా మంగళవారం ఆమె మాట్లాడుతూ గడిచిన వారం రోజుల నుండి రాష్ట్ర వ్యాప్తంగా ఎండలు తీవ్రతరం అయిన నేపథ్యంలో ప్రజలు వడ దెబ్బ తగలకుండా తగు జాగ్రత్తలు పాటించాలని అందులో ముఖ్యంగా వృద్ధులు, చిన్నపిల్లలు జాగ్రత్తగా ఉండాలని, అవసరం అనుకుంటే తప్ప ఎక్కువగా బయటకు వెళ్ళకుడదని సూచించారు. వడ దెబ్బ తగలకుండా నీరు, పళ్ల రసాలు, కొబ్బరి నీళ్ళు, మజ్జిగ వంటి ద్రవ పదార్థాలను తీసుకోవాలని, కాటన్ దుస్తువులు ధరించాలని, రోజుకు కనీసం 15 గ్లాసుల నీరు త్రాగాలని సూచించారు.

## డిగ్రీ పరీక్షా కేంద్రం తనిఖీ



ప్రజాపక్షం / నల్లగొండ టౌన్ : మహాత్మా గాంధీ యూనివర్సిటీ పర్యవేక్షణలో డిగ్రీ మొదటి ద్వితీయ తృతీయ సంవత్సరం విద్యార్థులకు పరీక్షలు జరుగుతున్నాయి. పట్టణం లోని సిద్దార్థ డిగ్రీ పిజి కళాశాల పరీక్ష కేంద్రానికి మహాత్మా గాంధీ విశ్వవిద్యాలయ రిజిస్ట్రార్ అల్వాల రవి, అధికారిణి లక్ష్మీప్రభ ఆకస్మికంగా తనిఖీ చేశారు. పరీక్షల్లో ఎలాంటి మాల్ ప్రాక్టీస్‌కు పాల్పడినా, వారికి సహకరించిన ఇన్విజిలేటర్‌పై చర్యలు తీసుకుంటామన్నారు. ప్రశాంతంగా పరీక్షలు రాయాలని విద్యార్థులకు సూచించారు.వారి వెంట కళాశాల ప్రిన్సిపల్ ఎస్ శ్రీనివాస్ కళాశాల అకాడమిక్ డైరెక్టర్ గుండెబోయిన జానయ్య యాదవ్ తదితరులు ఉన్నారు.

## శాంతి భద్రతల పరిరక్షణకే కేంద్ర బలగాలతో కవాతు



ప్రజాపక్షం / మునుగోడు : పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా సమస్యాత్మక ఏరియాలలో గ్రామాల పై ప్రత్యేక దృష్టి సారించి ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ప్రశాంత వాతావరణంలో స్వేచ్ఛగా పారదర్శకంగా ఓటర్లు తమ ఓటు హక్కును సద్వినియోగం కోసం పోలీస్ కవాతు నిర్వహిస్తున్నట్లు చండూరు సిఐ వెంకటయ్య అన్నారు. మునుగోడు మండల కేంద్రంలో మంగళవారం ఐటి బి.ఎఫ్ కేంద్ర బలగాలతో మండల కేంద్రంలో ప్రధాన వీధుల గుండా కవాతు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల సందర్భంగా బందోబస్తు మాత్రమే కాకుండా డబ్బు, మద్యం, ఇతర విలువైన వస్తువులు అక్రమ రవాణా అరికట్టేందుకు చెక్ పోస్టుల్లో పకడ్బందీగా బందోబస్తు ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మునుగోడు ఎస్సై సిహెచ్ వెంకటేశ్వర్లు, చండూరు ఎస్సై సురేష్, గట్టుపల్ ఎస్సై వెంకట్ రెడ్డి ఐటి బిఎఫ్ పోలీసులు తదితరులు పాల్గొన్నారు

## శ్రీనిధి రెస్టారెంట్‌లో భోజనం చేసిన మాజీ ఎమ్మెల్యేలు



ప్రజాపక్షం / నార్కట్ పల్లి : హైదరాబాద్ నుంచి నల్లగొండ బయలుదేరుతూ మార్గమధ్యలో గల శ్రీనిధి రెస్టారెంట్ నార్కట్ పల్లిలో నకిరేకల్ మాజీ శాసనసభ్యులు చిరుమర్తి లింగయ్య,మిర్యాలగూడ మాజీ ఎమ్మెల్యే భాస్కర్ రావు,దేవరకొండ మాజీ ఎమ్మెల్యే రవీంద్ర నాయక్‌లు కాసేపు ఆగి భోజనం చేశారు. శ్రీనిధి రెస్టారెంట్లో భోజనం ఇంటి భోజనం లాగా ఉందని ఈ మార్గంలో తక్కువ ఖర్చుతో నాణ్యమైన భోజనం అందిస్తున్న హోటల్ శ్రీనిధి రెస్టారెంట్ యజమాని మారగోని శివ శంకర్ గౌడ్‌ను అభినందించారు.

# వడదెబ్బపై ప్రజలను అప్రమత్తం చేయాలి



**ప్రజాపక్షం / కోదాడ రూరల్:** వైద్య ఆరోగ్యశాఖలో పనిచేస్తున్న ప్రతి ఒక్కరు వడదెబ్బపై ప్రజలను అప్రమత్తం చేయాలని జిల్లా అసంక్రమిత వ్యాధుల నివారణ అధికారి డాక్టర్ కళ్యాణ్ చక్రవర్తి అన్నారు.మంగళవారం పట్టణంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆయన పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయన వడదెబ్బపై ఆరోగ్య,ఆశాకార్యకర్తలకు అవగాహన కల్పించారు.వడదెబ్బ లక్షణాలు తీసుకో వాల్సిన జాగ్రత్తల గురించి వివరించారు.వేసవి కాలంలో అధిక ఉష్ణోగ్రత,వేడిగాలుల కారణంగా డీహైడ్రేషన్ వచ్చే అవకాశం ఉందని, సాధారణ వచ్చే వ్యాధులు సరైన సమయంలో చికిత్స తీసుకోకపోతే ప్రాణాంతకమే అన్నారు. వడదెబ్బ లక్షణాలు చెమట పట్టకపోవడం, వణుకు పుట్టడం లాంటి ఉంటాయన్నారు.వేసవి కాలంలో పండ్ల రసాలు,నీరు,కొబ్బరినీళ్లు,మజ్జిగ, ద్రవపదార్థాలు తీసుకోవాలన్నారు. తేలికైన కాటన్ దుస్తులు ధరించాలని,రోజకు కనీసం 15 గ్లాసుల నీరు తాగ్రాలని, పరిశుభ్రతకు అధిక ప్రాధాన్యత ఇవ్వాలని,రెండు పూట్ల స్నానం చేయాలని,ఆహారం మితంగా తీసుకోవాలని,బయటకు వెళ్లాల్సి వస్తే గొడుగు,టోపి వంటివి ధరించా లన్నారు.ఇంట్లో కిటికీలు తెరచి ఉంచాలన్నారు.ఫ్యాన్ వేసి చల్లగా ఉంచుకోవాలని సూచించారు.వడదెబ్బ తగిలిన వ్యక్తిని నీడగల ప్రదేశానికి చేర్చడం, దగ్గరలోని ఆస్పత్రికి తీసుకవెళ్లాలని సూచించారు. చల్లని నీటిలో ముంచిన తడిగుడ్డతో శరీరం తుడవాలని, ఫ్యాన్, చల్లని గాలి తగిలేలా ఉంచాలన్నారు. మజ్జిగ, గ్లూకోజ్ ద్రావణం, ఓఆర్ఎస్ ద్రావణాన్ని తాగించాలన్నారు.వడదెబ్బ తగిలి అపస్మారక స్థితిలో ఉన్న రోగికి నీరు త్రాగించవద్దని తెలిపారు.కార్యక్రమంలో పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి విజయ్‌కుమార్, సూపర్ వైజర్లు, ఆరోగ్య, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

## అంగన్‌వాడీ కేంద్రాల సందర్శన

**ప్రజాపక్షం / చిట్యాల:** నల్లగొండ జిల్లా చిట్యాల మండలం ఏపూర్ గ్రామంలోని రెండు అంగన్‌వాడీ కేంద్రాలను ఐసిడిఎస్ జిల్లా సంక్షేమ అధికారిణి సక్కుబాయి మంగళవారం సందర్శించారు. ఈ సందర్భంగా పిల్లలలో ఎదుగుదల ఎలా ఉందన్న విషయాన్ని పరిశీలించారు. పౌష్టికాహారాన్ని అంగన్‌వాడీ విద్యార్థులకు అందించే తీరును టీచర్లను అడిగి తెలుసుకున్నారు. రికార్డులను పరిశీలించి సంతృప్తిని వ్యక్తం చేశారు. మునుగోడు ఐసిడిఎస్ సిపిడిఓ కవిత, జిల్లా కోఆర్డినేటర్ సతీష్, సూపర్ వైజర్ పారిజాత, అంగన్‌వాడీ టీచర్లు యు ధనలక్ష్మి , ఎన్ హంసమ్మలు ఉన్నారు.

## బిఆర్ఎస్ అభ్యర్థిని గెలిపించండి

**ప్రజాపక్షం / చిట్యాల:** రాబోయే పార్లమెంట్ ఎన్నికలలో బిఆర్ఎస్ అభ్యర్థి క్యామా మల్లేష్‌ను భారీ మెజార్టీతో ఓటర్లు గెలిపించాలని బిఆర్ఎస్ యువజన మండల శాఖ అధ్యక్షులు తుమ్మల నాగరాజురెడ్డి ఒక పత్రిక ప్రకటనలో కోరారు. కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారంటీల పేరుతో అధికారంలోకి వచ్చి వాటిని నెరవేర్చడంలో విఫలమయ్యిందని విమర్శించారు.
రాష్ట్రంలో పంటలు ఎండిపోతుంటే తాగు నీరు అందించలేని అసమర్థ ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వమని ఎద్దేవా చేశారు. పార్లమెంట్‌లో తెలంగాణ వాణి, బాణి వినిపించాలంటే అధిక నియోజకవర్గాలలో బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థులు గెలవాల్సి ఉందని, భువనగిరి నియోజకవర్గంలో మాజీ ఎంఎల్‌ఏ చిరుమర్తి నేతృత్వంలో భారీ మెజార్టీ కోసం ప్రయత్నం చేస్తామని నాగరాజురెడ్డి అన్నారు.

## దాసి సుదర్శన్ మృతిపట్ల మాజీ ఎమ్మెల్యే జూలకంటి సంతాపం

**ప్రజాపక్షం / మిర్యాలగూడ:** దాసి సుదర్శన్ మృతి పట్ల మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి సంతాపం ప్రకటించారు. సుదర్శన్ సాహితీవేత్తగా, రచయితగా నిబద్ధతతో పేద ప్రజల్లో చైతన్యం తీసుకొచ్చేందుకు ఎంతో కృషి చేశారని కొనియాడారు. ఆయన మృతి సమాజానికి తీరని లోటన్నారు. ఆయన కుటుంబసభ్యులకు ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు.

## తాగు నీటి సమస్యను పరిష్కరించాలి

**ప్రజాపక్షం / డిండి:** ఎండాకాలం దృష్ట్యా రోజరోజుకు ఎండలు తీవ్రమవుతున్న తరుణంలో గ్రామాల్లో తాగు నీటి సమస్యను పరిష్కరించుటకు అధికారులు అప్రమత్తమై ముందస్తూ చర్యలు చేపట్టాలని గిరిజన శక్తి డిండి మండల అధ్యక్షులు ముడావత్ మల్లేష్‌నాయక్ అన్నారు. మంగళవారం ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో ఇప్పటికే ఎండల తీవ్రత వల్ల బోరుబావులు అడుగంటుతున్నాయని ఈ నేపథ్యంలో మిషన్ భగీరథకు అంతరాయం కలగకుండా చూడాలని, అనుకోకుండా ఉత్పన్నమయే సమస్యలకు ప్రత్యామ్నాయ మార్గాలతో ప్రజలకు తాగునీటిని అందించాలని ఆయన కోరారు.

## ప్రశాంతంగా రంజాన్ పండుగను జరుపుకోవాలి : గుత్తా




**ప్రజాపక్షం / నల్లగొండ :** యావత్ దేశం ప్రశాంతంగా రంజాన్ పండుగను జరుపుకొని మత సామరస్యాన్ని కాపాడాలని శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి అన్నారు. పవిత్ర రంజాన్ మాసం సందర్భంగా మంగళవారం ముస్లీం సోదరులకు పట్టణంలోని పోలీస్ ఆడిటోరియంలో గుత్తా వెంకట్ రెడ్డి మెమోరియల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఇఫ్తార్ విందు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ఆయన తనయుడు గుత్తా వెంకట్ రెడ్డి మెమోరియల్ ట్రస్ట్ చెర్మన్ గుత్తా అమిత్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ముస్లీం సోదరులకు రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. ముస్లిం మత పెద్దలకు ఫ్రూట్స్ తినిపించారు. అనంతరం సుఖేందర్ రెడ్డి మాట్లాడుతూ పాలస్తీనా ఇజ్రాయెల్ మధ్య యుద్ధ వాతావరణం సద్దుమణిగి శాంతి నెలకొనలని ఆయన చెప్పారు. భిన్నత్వంలో ఏకత్వం కలిగిన దేశం భారతదేశమని అన్నారు. ప్రజలందరూ సుఖ సంతోషాలతో జీవించాలని ఆయన కోరారు. అలాగే గుత్తా వెంకట్ రెడ్డి మెమోరియల్ ట్రస్ట్ చైర్మన్ గుత్తా అమిత్ రెడ్డి మాట్లాడుతూ ఇఫ్తార్ విందులో పాలుపంచుకోవడం సంతోషంగా ఉందన్నారు. ఆ అల్లా ఆశీస్సులతో ప్రజలందరూ సంతోషంగా జీవించాలని ఆయన తెలిపారు.

## సాంఘీక, పౌరాణిక నాటక ప్రదర్శనలకు విశేష స్పందన



**ప్రజాపక్షం / మిర్యాలగూడ:** మినీ రవీంద్రభారతిలో తెలంగాణ రాష్ట్ర భాషా సంసృతికశాఖ, మిర్యాలగూడ సాంస్కృతిక కళా కేంద్రం సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న సాంఘీక, పౌరాణిక నాటక ప్రదర్శనలకు ప్రేక్షకుల నుంచి విశేష స్పందన లభిస్తుంది. రిటైర్డ్ ఉపాధ్యాయులు వారణాసి ఆంజనేయశర్మ, ఖమ్మం జిల్లా సీనియర్ మేకప్ ఆర్టిస్ట్ అడవి శంకర్ నాలుగవ రోజు మంగళవారం జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాలను ప్రారంభించారు. తొలుత విలక్షణ చిత్రకారుడు, ప్రముఖ కాస్ట్యూమ్ డిజైనర్, సాహితీవేత్త పిటంపల్లి సుదర్శన్, అలియాస్ దాసి సుదర్శన్ మృతి పట్ల కళాకారులు మౌనం పాటించారు. ఖమ్మం వారిచే ప్రదర్శించబడిన విశ్వామిత్ర విజయం నాటకం, లలిత కళా సమితి టీజీ కళాక్షేత్రం కర్నూలు శ్రీకృష్ణార్జునీయం పద్య నాటకం ప్రేక్షకులను ఎంతగానో ఆకట్టుకున్నాయి. నాటక ప్రదర్శనలను తిలకించేందుకు ప్రజలు, కళాకారులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. కార్యక్రమంలో మర్యాలగూడ సాంస్కృతిక కళా కేంద్రం వ్యవస్థాపక అధ్యక్షుడు తడకమళ్ల రామచంద్రరావు, అధ్యక్ష, కార్యదర్శులు భుజంగరావు, పులి కృష్ణమూర్తిశర్మ, కోశాదికారి పులాభట్ల లక్ష్మీ నారాయణ శర్మ, సభ్యులు చంద్రశేఖర్‌రావు, జానకిరామశర్మ, ఇనాయతుల్లా, దుర్గి శ్రీనివాస్‌శర్మ, రామావతారం, మామిడాల ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.

## మినీ రవీంద్రభారతిగా నామకరణం చేయాలి



**ప్రజాపక్షం / మిర్యాలగూడ:** మినీ రవీంద్రభారతిగా పిలవబడుతున్న కళా క్షేత్రానికి ఎలాంటి తీర్మాణాలు జరపకుండా అధికారుల అనుమతులు పొందకుండా కేసీఆర్ కళాభారతిగా నామకరణం చేయడం తగదని, సత్వరమే పేరు మార్పుకు చర్యలు తీసుకోవాలని కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు నూకల వేణుగోపాల్‌రెడ్డి ఆధ్వర్యంలో మంగళవారం ఆర్డీవో జి.శ్రీనివాస్‌రావుకు వినతిపత్రం అందచేశారు. ఈ సందర్భంగా వేణుగోపాల్‌రెడ్డి మాట్లాడుతూ గుత్తెదారు అతి ఉత్సాహంతో తనకు నచ్చిన రీతిలో కేసీఆర్ కళాభారతిగా నామకరణ బోర్డు ఏర్పాటు చేయడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. గతంలో అప్పటి కేంద్ర పట్టణాభివృద్ధి శాఖ మంత్రి దివంగత నేత సూదిని జైపాల్‌రెడ్డి కళాభారతి నిర్మాణానికి రూ.2కోట్ల నిధులు మంజూరు చేసిన విషయాన్ని గుర్తు చేశారు. ప్రస్తుతం ఎన్నికల కోడ్ ఉన్నందున రాజకీయ నాయకుల పేర్ల మీద కళాక్షేత్రాలు ఉండకూడదని వెంటనే తొలగింపుకు చర్యలు తీసుకోవాలని అధికారులకు విజ్ఞప్తి చేశారు. ఆయన వెంట కిసాన్‌సెల్ జిల్లా అధ్యక్షుడు ముదిరెడ్డి నర్సిరెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు తమ్మడబోయిన అర్జున్, కౌన్సిలర్లు దేశిడి శేఖర్‌రెడ్డి, గంధం రామకృష్ణ, జావెద్, నాయకులు ఆలగడప గిరిధర్, పాతూరు ప్రసాద్, ఆరిఫ్, రమేష్‌నాయక్ తదితరులు ఉన్నారు.

## రెడ్ క్రాస్ సొసైటి ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం



**ప్రజాపక్షం / చిట్యాల:** నల్లగొండ జిల్లా చిట్యాల మండలం వట్టిమర్తి గ్రామంలో మంగళవారం రోజున ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ వారు ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించారు. 60 సంవత్సరాలు పై బడిన వృద్ధుల కోసం ఏర్పాటు చేసిన ఈ శిబిరంలో సుమారు 100 మందికి వైద్య సేవలు అందించారు. సొసైటీ చైర్మన్ గోలి అమరెందర్‌రెడ్డి పర్యవేక్షణలో బిపి, షుగర్, నేత్ర చికిత్సలు అందించారు. చికిత్సలు నిర్వహించిన వైద్యులు వారికి సరైన సలహాలు ఇచ్చి, రోగులలో ఉన్న సందేహాలను నివృత్తి చేశారు. ప్రముఖ నేత్ర వైద్యులు పుల్లారావు, ఫిజిషియన్ ఆకుల శశిధర్, ఎన్‌సి రాములు వైద్య శిబిరంలో పాల్గొని చికిత్సలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సొసైటి కోశాధికారి మారేడు శ్రీనివాస్‌రెడ్డి, సభ్యులు సూరెడ్డి సరస్వతి, గ్రామ మాజీ సర్పంచ్ లు బుర్రి రవిందర్‌రెడ్డి, నర్రామోహన్‌రెడ్డి, ఆసరా సంస్థ చైర్మన్ మేడి హరికృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## 'కీర్తి' పురస్కార గ్రహీతకు సన్మానం



**ప్రజాపక్షం / చిట్యాల:** నల్లగొండ జిల్లా చిట్యాల మండలం గుండ్రాంపల్లి గ్రామానికి చెందిన గ్రంథాలయోద్యమకారులు అనుముల శ్రీనివాస్‌కు ఇటీవల పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాయలం వారు కీర్తి పురస్కారం అందజేశారు. పురస్కారం అందుకున్న శ్రీనివాస్‌ను గుండ్రాంపల్లి గ్రంథాలయ పాఠకులు మంగళవారం పూలమాలలు, శాలువాలతో ఘణంగా సన్మానించారు. ఈ సందర్భంగా పాఠకుల సమన్వయకర్త గోపగోని శ్రీనివాస్ మాట్లాడుతూ 2006 సంవత్సరంలో అనుముల గ్రంథాలయోద్యమం మొదలుపెట్టి నేడు ఉభయ తెలుగు రాష్ట్రాలలో అనేక గ్రంథాలయాల ఏర్పాటుకు కారణం కావడం అభినందనీయమన్నారు. అతని ఉద్యమం నిరంతరం కొనసాగాలని ఆకాంక్షించారు. అతని సేవలకు కీర్తి పురస్కారం రావడం పట్ల శ్రీనివాస్ ఆనందాన్ని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ కమిటి సభ్యులు వెల్లంకి లక్ష్మణాచారి, అంతటి శివలింగం, గరిశె నర్సింహ్మా, మండలోజు శ్రీనివాసచారి,పాఠకులు దోర్నాల శివ, నక్కెర్తి రాధాకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## పురాతన ఆలయ అభివృద్ధికి దాతల తోడ్పాటు



**ప్రజాపక్షం / చిట్యాల:** నల్లగొండ జిల్లా చిట్యాల మండలం పెద్దకాపర్తి గ్రామంలోని 500 సంవత్సరాల ప్రాచీన ఉమామహేశ్వర ఆలయ పునర్నిర్మాణంలో భాగంగా దాతలు ముందుకు వచ్చి తమకు తోచిన రీతిన సహాయాన్ని అందిస్తున్నారు. మంగళవారం గ్రామానికి చెందిన ఏర్పుల వెంకటేశం మల్లీశ్వరి దంపతుతు మైక్ సెట్‌ను బహుకరించారు. దేవాలయంలోని గర్భగుడిలో గ్రానైట్ బండలను ఇవ్వడానికి బూడిదపాక నర్సింహ్మా దంపతులు ముందుకు వచ్చారు. నీలకంతం నరేష్ కావ్య దంపతులు గుడికి కావల్సిన గంటను అందించారు. దాతలకు ఆలయ కమిటి చైర్మన్ ఏర్పుల నర్సింహ్మా శాలువాలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఆలయ గౌరవ అధ్యక్షులు ఉప్పల రవిందర్, ఉపాధ్యాక్షులు మోర రాములు, కోశాధికారి నారాయణ మధుసూదన్, కార్యదర్శి నీలకంతం నరేష్, సభ్యులు మైల సత్తయ్య, మర్రి హరీష్ రెడ్డి, కుర్రు సత్తయ్య, గుండెబోయిన నర్సింహ్మా, తెలుసూరి సైతులు, జక్కలి వీరమల్లు, సాగర్ల నాగరాజు, ఏర్పుల కృష్ణ, ఉమా మహేశ్వర భజన మండల సభ్యులు పాల్గొన్నారు.

# బహుజన వీరుడు సర్దార్ సర్వాయి పాపన్న



వెన్ రెడ్డి రాజు, మున్సిపల్ చైర్మన్

**ప్రజాపక్షం/చౌటుప్పల్:** సర్దార్ సర్వాయి పాపన్న బహుజన వీరుడని చౌటుప్పల్ మున్సిపల్ చైర్మన్ వెన్ రెడ్డి రాజు అన్నారు. సర్వాయి పాపన్న 314వ వర్ధంతి సందర్భంగా చౌటుప్పల్ మున్సిపాలిటీలోని తంగడపల్లి చౌరస్తాలో ఉన్న సర్వాయి పాపన్న విగ్రహానికి కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మూడు శతాబ్దాల క్రితమే బహుజనల రాజ్యం కోసం పోరాడిన మహాయోధుడు సర్వాయి పాపన్న అని కొనియాడారు. సర్వాయి పాపన్న పోరాట స్ఫూర్తి నేటి యువతరానికి ఆదర్శనీయమని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల ఇంచార్జి పబ్బు రాజు గౌడ్, సింగల్ విండో చైర్మన్ అంజయ్య గౌడ్, బ్లాక్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి కేతరాజు అచ్చయ్య, కాంగ్రెస్ పార్టీ మున్సిపల్ అధ్యక్షుడు సుర్వి నరసింహ గౌడ్, ఉపాధ్యక్షులు కళ్లెం దయాకర్ రెడ్డి,ప్రధాన కార్యదర్శి పందుల రాజేష్ గౌడ్, నాయకులు తీగుళ్ల చంద్రయ్య, మోగుదాల రమేష్ గౌడ్,రావుల స్వామి, సందగల్ల సతీష్ గౌడ్, బత్తుల లింగస్వామి భార్గవ్,శేఖర్ గౌడ్,వర్కల కుమార్ గౌడ్,ఆవుల యేసు, చెరుకు లింగస్వామి, తొర్పునూరి రవి,చరణ్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 314వ వర్ధంతి

**వలిగొండ :** యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల కేంద్రంలోని బహుజన ముద్దుబిడ్డ సర్దార్ సర్వాయి పాపన్న



గౌడ్ 314వ వర్ధంతి ఘనంగా నిర్వహించారు. గౌడ సంఘం అధ్యక్షులు కొందూరు అంజయ్య గౌడ్ ఆధ్వర్యంలో సర్వాయి పాపన్న గౌడ్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా కొందూరు అంజయ్య గౌడ్ మాట్లాడుతూ వలిగొండ మండల కేంద్రంలో సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహాన్ని మరియు ధర్మ బిక్షం గౌడ్ విగ్రహాలను ఏర్పాటు చేసే విధంగా గౌడ సంఘం నాయకులతోపాటు, ప్రజాప్రతినిధుల సహకారం తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిధులు పబ్బు ఉపేందర్ గౌడ్, బత్తిని లింగయ్య గౌడ్, కొందూరు వెంకటేశం గౌడ్, బందారపు లింగస్వామి గౌడ్ ,కార్యదర్శి పబ్బు స్వామి గౌడ్, ఉపాధ్యక్షులు బత్తిని దేవేందర్ గౌడ్, డైరెక్టర్లు మునుకుంట్ల ధనంజయ గౌడ్ ,పబ్బు వెంకటరమణ గౌడ్, బత్తిని పెద్ద సత్తయ్య గౌడ్, చిన్న సత్తయ్య గౌడ్, కొందూరు భాస్కర్ గౌడ్, బత్తిని సైదులు గౌడ్, కొందూరు సాయి గౌడ్, పబ్బు మల్లేశం గౌడ్, పబ్బు లక్ష్మ య్య గౌడ్ ,కాసుల వెంకన్న గౌడ్ ,పబ్బు శేట్టయ్య గౌడ్ , పలుసం భాను గౌడ్, పలుసం రాజు గౌడ్ , కాసుల పెద్దలు గౌడ్ ,రాగిరి మల్లేశం గౌడ్ ,వీరమల్ల బాలేశ్వర్ గౌడ్, మునుకుంట్ల ఎల్లయ్య గౌడ్ ,పబ్బు ఎల్లయ్య గౌడ్ , సంఘం సభ్యులు పాల్గొన్నారు.

### చౌటుప్పల్‌లో...

సర్దార్ సర్వాయి పాపన్న 314వ వర్ధంతి వేడుకలను చౌటుప్పల్ గౌడ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సర్వాయి పాపన్న విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. గౌడ సంఘం అధ్యక్షులు చింతకింది అంజయ్య మాట్లాడుతూ సర్వాయి పాపన్న బహుజన రాజ్యం కోసం పరితపించిన గొప్ప నాయకుడని కొనియాడారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ బత్తుల శ్రీశైలం, గౌడ సంఘం ప్రధాన కార్యదర్శి తోర్పునూరి వెంకటేశం, ఉపాధ్యక్షులు చెవగొని వెంకటేష్, ప్రముఖ న్యాయవాది ఉడుగు శ్రీనివాస్, మాజీ వైస్ ఎంపీపీ బొంగు



జంగయ్య, నాయకులు మునుకుట్ల సత్యనారాయణ, ఉష్కాగుల రమేష్, పొడుగు మల్లేష్, బాబు, బొడిగె బాలకృష్ణ, చెరుకు సత్యనారాయణ, ఉష్కాగుల శ్రీశైలం, నాగరాజు, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

### ఆత్మకూర్ (ఎం)లో...



మండలంలోని కూరెళ్ల గ్రామంలో సర్దార్ సర్వాయి పాపన్న వర్ధంతి సందర్భంగా గౌడ సంఘ భవనంలో ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో గౌడ సంఘం అధ్యక్షులు సుధాగని మల్లేష్ గౌడ్, ఉపాధ్యక్షులు బుర్ర జాంగిర్ గౌడ్, కార్యదర్శి గనగాని శ్రీనివాసులు గౌడ్, కమిటీ సభ్యులు ఎరుకల సోమయ్య గౌడ్, బూరుగు నరసింహ గౌడ్, మాజీ ఉపాధ్యక్షుడు ఎరుకల స్వామి గౌడ్, మాజీ కార్యదర్శి కప్పల నరసయ్య గౌడ్, మాజీ కమిటీ సభ్యులు కప్పల బాలరాజ్ గౌడ్, సుదగాని ఆగయ్య గౌడ్, బుర్ర యాదయ్య గౌడ్, గణగాని యాదయ్య గౌడ్, సంఘ సభ్యులు బుర్ర రాములు గౌడ్, వడ్లకొండ నరసింహ గౌడ్, గుండు సత్తయ్య గౌడ్ పాల్గొన్నారు.

### అడ్డగూడూరులో...



అడ్డగూడూరు మండలకేంద్రంలో సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ వర్దంతిని గౌడ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ పాపన్న ఆశయసాదనకోసం పనిచేయాలన్నారు.ఈ కార్యక్రమంలో గౌడసంఘ నాయకులు, వివిధ రాజకీయ పార్టీల నేతలు, తదితరులు పాల్గొన్నారు.

### భూదాన్ పోచంపల్లిలో...



కేంద్రంలో పట్టణ కేంద్రంలో గౌడ సంఘం భవనంలో సర్దార్ సర్వాయి పాపన్న 314వ వర్ధంతి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మంగళవారం ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో కల్లుగీత పారిశ్రామిక సహకార సంఘం అధ్యక్షులు గునిగంటి మల్లేశం గౌడ్, ఉపాధ్యక్షుడు తండ వెంకటేశం గౌడ్, జిల్లా ప్రధాన కార్యదర్శి కొయ్యడ నరసింహ గౌడ్, మాజీ సంఘం అధ్యక్షులు బండి యాదగిరి గౌడ్, చెరుకు అంజయ్య, బిక్షపతి, వెంకటేష్, తండా రమేష్, చెరుకు మల్లేష్ గౌడ్, యువజన సంఘం అధ్యక్షులు ముప్పిడి శ్రీనివాస్, కట్కూరి పాండు వేముల సుమన్, కట్కూరి లింగస్వామి, నరహరి బైరు బిక్షపతి, కొండ యాదయ్య తదితరులు పాల్గొన్నారు.

### తుర్కపల్లిలో...



మండల కేంద్రంలోని చౌరస్తాలో బహుజన విప్లవ వీరుడు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ మహారాజ్ 314 వర్ధంతి కల్లుగీత కార్మిక సంఘం ఆధ్వర్యంలో నిర్వహించి, ఆయన చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో కల్లుగీత కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు కొక్కొండ లింగయ్య గౌడ్, గౌడ సంఘం జిల్లా నాయకులు ఎరుకల వెంకటేష్ గౌడ్, తుర్కపల్లి టౌన్ ప్రెసిడెంట్ కొక్కొండ నర్సింహులు గౌడ్, దొంకేన కిష్టయ్య గౌడ్, కొక్కొండ లక్ష్మి నారాయణ గౌడ్, పాముల కిష్టయ్య గౌడ్, పాముల నర్సింహులు, రాజు, పల్లె నరేష్, కూరెళ్ళ రాజాలు, తాటికొండ నాగరాజు, కట్కూరి గణేష్, డోంకెన వంశీ, కొక్కొండ పోచయ్య గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

### హుజూర్‌నగర్ రూరల్‌లో...



సర్దార్ సర్వాయిపాపన్నగౌడ్ ఆశయ సాధన కోసం బహుజనులంతా ఐక్యమై విజయ అవకాశాలు అందుకోవాలని ఐఎన్‌టియూసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ యరగాని నాగన్నగౌడ్ అన్నారు. మంగళవారం మండలంలోని బూరుగడ్డ గ్రామంలో గౌడ కల్లుగీత కార్మికుల ఆధ్వర్యంలో సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ 314వ వర్ధంతిని ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా నాగన్నగౌడ్ పాపన్నగౌడ్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే జనగామ జిల్లాను పాపన్నగౌడ్ జిల్లాగా మార్చటం, మంత్రి ఉత్తమ్‌కుమారెడ్డి నేతృత్వంలో కౌండిన్య ఫంక్షన్ హాల్‌కు లక్షలాది రూపాయలు ఇవ్వడం జరిగిందన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ గ్రామశాఖ అధ్యక్షులు యరగాని భిక్షం, సింగిల్ విండో వైస్ చైర్మన్ మేకపోతుల వెంకయ్య, కంఠమహేశ్వర స్వామి ఆలయ చైర్మన్ కాసాని గురవయ్య, బెల్లం కొండ మట్టపల్లి, యరగాని గురవయ్య, నరసింహారావు, వెంకన్న, సైదులు, బత్తిని వీరబాబు, యరగాని నాగరాజు, మట్టయ్య, గురుస్వామి, గోపాలం, వీరస్వామి, శివాజీ పాల్గొన్నారు.

### మర్రిగూడలో...



సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ బహుజనవీరుడు అని మండల గౌడ సంఘం నాయకులు పందుల రాములు గౌడ్ అన్నారు. మంగళవారం సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 315వ వర్ధంతి సందర్భంగా మండల కేంద్రంలో బస్టాండ్ దగ్గర ఉన్న ఆయన విగ్రహానికి మండలంలోని అన్ని గ్రామాల గౌడ సంఘం నాయకులు, బహుజనవాదులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మొగల్ పాలకుల ఆధిపత్యాన్ని ఎదిరించి బహుజన రాజ్యస్థాపన చేసిన ఒక యోధుడు రాచరిక వ్యవస్థ నీడలు జమీందార్లు జాగీర్దార్ల అరాచకాలను తీవ్రమైన ఇబ్బందులను ఎదుర్కోవడానికి కత్తిపట్టిన వీరుడు ఆసామాన్యుడు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో గౌడ సంఘం నాయకులు పందుల యాదయ్య గౌడ్, నల్ల యాదయ్య గౌడ్, వల్లపు కేశవ గౌడ్, జమ్ముల వెంకటేష్ గౌడ్, కొంపెల్లి నాగరాజు గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

### చండూరులో...



తెలంగాణ ప్రాంతంలోని 32 కోటలను జయించి బడుగు బలహీన వర్గాలకు రాజ్యాధికారాన్ని అందించిన భారతదేశపు తొలి బహుజన చక్రవర్తి సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ అని బిజెపి జిల్లా ఉపాధ్యక్షుడు సోమ నర్సింహ్మా అన్నారు. ఏప్రిల్ 2 సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 314వ వర్ధంతిని పురస్కరించుకొని బిజెపి చండూరు మున్సిపల్ పట్టణ అధ్యక్షుడు పందుల సత్యంగౌడ్ ఆధ్వర్యంలో పార్టీ నాయకులు చండూరులో ఉన్న సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా సోమ నర్సింహ్మా మాట్లాడుతూ గోల్కొండ కోటపై బహుజన జెండా ఎగురవేసిన గెరిల్లా పోరాట యోధుడు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ అని అన్నారు. సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బిజెపి చండూరు పట్టణ అధ్యక్షుడు పందుల సత్యంగౌడ్, బొబ్బల మనోహర్‌రెడ్డి, సముద్రాల వెంకన్న, నకిరెకంటి లింగస్వామిగౌడ్, భూతరాజు శ్రీహరి, రావిరాల శ్రీను, తడకమళ్ళ శ్రీధర్, గణేష్,వెంకన్న, నరేష్, శివ, పుల్లయ్య ,దూస గణేష్ , చెరుపల్లి కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

### చండూరు గౌడ్ సంఘం ఆద్వర్యంలో...



బహుజక చక్రవర్తి సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 314వ వర్ధంతిని పురస్కరించుకొని పట్టణ గౌడ సంఘ ఆద్వర్యంలో చండూరు మున్సిపల్ పట్టణంలో ఉన్న పాపన్నగౌడ్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసం సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ చేసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో పట్టణ గౌడ సంఘం అధ్యక్షుడు బీమనపల్లి శేఖర్,సంఘం గౌరవ అధ్యక్షుడు వడ్డెపల్లి గోపాల్‌గౌడ్, సంఘం ప్రధాన కార్యదర్శి మొగుదాల శేఖర్, దశరథ,పందుల వెంకన్న, పందుల సత్యం, చెనగాని వెంకన్న, నల్ల సత్యం, సరికొండ వెంకన్న, బెల్లంకొండ శేఖర్,బోడ ఉమామహేశ్వరం,వీరమల్ల స్వామి, గురిజ రాజు, బోడ యాదయ్య బిందు వెంకన్న తదితరులు పాల్గొన్నారు.